# The batsman ducked the bouncer



GSRK Babu Rao

## WHICH IS CORRECT?

- He went to market by walk.
- He went to market on foot.



"He went to market on foot"., is correct

ఈ సందర్భంలో చాలామంది మాతృభాషలో ఆలోచిస్తూ 'by walk' అని పొరపాటున ఉపయోగిస్తుంటారు. కానీ ఇంగ్లిష్‌లో 'on foot' సరైన expression. అయితే కారులో వెళ్లాడు, బస్సులో వెళ్లాడు అని చెప్పే సందర్భంలో by car, by bus అని ఉపయోగించవచ్చు.

## PREPOSITIONS

- ఇది చాలా ముఖ్యమైన topic. ఎందుకంటే, Telugu విభక్తుల్ని English Prepositionsతో సమానంగా వాడుతారు. విభక్తులు nouns తర్వాత వస్తాయి.
- Prepositions nounsకి ముందు వస్తాయి. అందుకే వాటిని pre–(ముందు వచ్చేవి) positions అంటాము.
- Telugu విభక్తులు Post-positions (అంటే Nouns తర్వాత వచ్చేవి). Prepositions వాడేటప్పుడు మాతృ భాషలో ఆలోచించకూడదు. చాలాసార్లు వాటికి ఇంగ్లిష్ భాషతో సారూప్యం ఉండదు.

ఉదాహరణకు

- "below", "beneath", "under" అంటే తెలుగులో 'కింద' అనే అర్థమే వస్తుంది. 'Above', 'On'లకు పైన / మీద అనే అర్థాలు వస్తాయి. అలాగే with, byలకు 'తో' అనే అర్థమే వస్తుంది. తెలుగులో ఆలోచిస్తూ, అనువదిస్తూ ఈ పదాలను అర్థం చేసుకోలేం. సందర్భాన్ని బట్టి మాత్రమే ఇంగ్లిష్‌లో ఆయా Prepositionsను ఉపయోగించాలి. అందుకే, పోటీ పరీక్షల్లో Prepositions మీద ఎక్కువగా ప్రశ్నలు అడుగుతుంటారు.


**PREPOSITIONSలో కొన్ని రకాలు ఉన్నాయి. అవి:**

**1.** Simple Prepositions
**2.** Prepositional phrases
**3.** Verb dependent Prepositions
**4.** Phrasal Verbs

వీటి గురించి మనం ఒకొక్కటిగా తెలుసుకుందాం:

## SIMPLE PREPOSITIONS

ఈ కింది చిత్రాలను చూడండి: (Positional Prepositions)




**These positional prepositions can be learnt easily.**

Above × Below [Please note in above and below, the surface is not touched. అంటే పైన తగలకుండా ఉండే position 'Above ', కింద తగలకుండా ఉండేది 'Below' తగిలితే 'On ', తగలకుండా కింద ఉంటే "Under ". Line పక్కనే వెళ్తే 'Along '. [He walked along the road.] ఇటుపక్క నుంచి అటుపక్కకు దూకినట్లు వెళ్లితే 'Over '. ఒకదాని ద్వారా వెళ్తే 'Through' or 'Across '.

***మరి Beneathని ఎట్లా వాడతాం?***

Below అంటే కింద ఉన్నది అని అర్థం. Beneathను రెండు మూడు రకాలుగా వాడతాం.

*i)* పొరలు లేక levels అనే అర్థంలో. Water is found beneath the rock layer in this area.
*ii)* అంతస్థు (సాంఘిక) అనే అర్థంలో కూడా వాడతారు.

***Eg.*** She married beneath her. (ఆమె కంటే తక్కువ స్థాయి అతణ్ణి పెళ్లి చేసుకుంది).
**Eg.** Mamata talked in a vulgar way, beneath the position of a CM. [ముఖ్యమంత్రి స్థాయి కంటే దిగజారి మాట్లాడింది.]

### *Simple Prepositions:*

- **Between - Among**
  - ఇద్దరి మధ్య అయితే between వాడతాం.
  - Among ఇద్దరి కంటే ఎక్కువ ఉంటే వాడతాం.

***Eg.*** → Seats were shared between the two parties.
→ The ministers were picked up from among the members of the NDA.
→ The war between Iraq and US, UK and other allies ended dramatically. ఇక్కడ రెండు పార్టీలుగా తీసుకున్నాం.

- **To - Towards**
  - To ఒక గమ్యానికి వాడతాం.
  - Towards ఒక దిశకు వాడతాం.

***Eg.*** He went to Delhi. (destination)
He went towards Delhi. (In that direction)

- **With - By**
  - withని ఒక ఆయుధంతో గానీ లేదా పనిముట్టు (instrument)తో గానీ వాడతాం.
  - Byని ఒక వ్యక్తి (agent)తో వాడతాం.

***Eg.*** He was killed with a gun by his political rival.

- **Along - Across**
  - Alongని ఒడ్డు/అంచు వెంటే అనే అర్థంలో వాడతాం.

**Eg.** (i) He walked **along** the beach road.
(ii) He swam **along** the river course. [నదీ ప్రవాహంతో పాటు ఈదాడు.]

- Across అనేది ఇటు నించి అటు అనే అర్థంలో వాడుతాం.

**Eg.** (i) He went **across** the road to buy an ice cream.
(ii) It is said that Lal Bahadur Sastri used to swim **across** the Ganga to attend school.

- **From - To - Between**
  - From తో To వాడాలి .

**Eg.** He worked **from** 2012 **to** 2019.
Some people teach **from** morning **to** evening.

- Between ఏదైనా రెండు మొత్తాల గురించి కానీ , రెండు సమయాల గురించి మాట్లాడేటప్పుడు వాడతాం. Between తో and కూడా వాడాలి.

**Eg.** (i) His salary ranges **between** Rs 1.5 lakhs **and** Rs 2.00 lakhs.
(ii) The crime must have taken place **between** 2.00 am **and** 3.00 am.

- **via:** గుండా అని అర్థం

**Eg:** (i) I will go to Vijayawada **via** Miryalaguda.
(ii) You can go to Banjara Hills either **via** Punjagutta or **via** Vijayanagar Colony X roads.

- **In - During**
  - In ఒక టైములో వుండే దాని గురించి చెప్తాము.

**Eg:** He went there **in** February.

- During అనేది ఒక పీరియడ్ [సమయం]లో జరిగేదాని గురించి మాట్లాడేటప్పుడు వాడతాం.

**Eg.** During Sravan month, Hindu ladies perform a number of religious rituals.






- **For - Since**
  - For అనేది ఒక periodకి వాడతాం.

**Eg:** I have lived in Tarnaka **for** 50 years.

- Since అనేది point of time చెప్పేటప్పుడు వాడతాము.

**Eg:** I have been living in Tarnaka since 1969.

- **Beside - Besides**
  - Beside అంటే by the side of [పక్కన].
  - Besides అంటే in addition to.

**Eg.** (i) My house is beside Andhra Bank.
(ii) Besides cricket, he also plays football well.

**We will discuss some more prepositions and tricky prepositions in the coming issues.**


## Some more IDIOMS ...

- **a bolt from the blue:** a sudden blow from the sky. [అకస్మాత్తుగా తగిలిన దెబ్బ blue denote sky]
  ***Eg.*** The sudden switching of 8 MLAs of her party was a bolt from the blue to the CM of Bengal.
- **a black sheep:** an innocent person who is blamed [బలి పశువుని చేయడం]
  **Eg.** The innocent officer was made a black sheep for the corruption of the politicians.
- **once in a blue moon:** a rare phenomenon [process]. Rarely the moon appears blue. The moon appears blue rarely due to dust particles.
  **Eg.** The MLA visits his Constituency once in a blue moon.
- **born with a silver spoon:** born in riches. [ధనవంతుల కుటుంబంలో పుట్టడం]. In colonial days, rich people used silver cutlery for dining.
  ***Eg.*** Jawaharlal Nehru was born with a silver spoon.
- **bottle neck:** obstruction. Just as free flow of water or material is obstructed at the neck of bottle, if someone or procedure delays or obstructs a process, we call it/him a bottle neck. [అవరోధకం]. Eg. Since that procedure was proving to be a bottleneck in providing succour [relief] to the farmers, the CM decided to remove it.

## SPELLINGS

- **wrestle:** కుస్తీపట్టడం. సాధారణంగా "w'' మిస్ చేస్తారు
- **extinguish:** ఆర్పటం (నిప్పుని) "guish" బదులు "gish' అని వ్రాస్తుంటారు
- **miscellaneous:** దీంట్లో sce దగ్గర కానీ , ll దగ్గర కానీ, neous దగ్గర కానీ తప్పులు చేస్తుంటారు.
- **grievance:** complaint. (complaint) అంటే ఫిర్యాదు . Grievance అంటే మనకు రావాల్సింది లేదా చెందాల్సింది మనకు దక్కకపోతే , దాన్ని grievance అంటాం . ఉద్యోగస్తుల విషయంలో దీన్ని ఎక్కువగా వాడుతాం. Spelling విషయానికి వస్తే , ie దగ్గర కానీ, vance దగ్గర కానీ తప్పు చేస్తారు .
- **reminiscence:** mini దగ్గర కానీ , scence దగ్గర కానీ తప్పు చేస్తారు . Reminiscence అంటే (మంచి ) జ్ఞాపకాలు
  **Eg.** "Reminiscence of the Nehru Age'' is a book written by MO Mathai, a former private secretary to Jawaharlal Nehru.

## AMBIGUOUS SENTENCE



**Each of us have seen his duck.**

ఈ వాక్యాన్ని రెండు రకాలుగా అన్వయించుకోవచ్చు.

duck (noun) = a domesticated water bird
duck (verb) = తప్పించుకొను

i) We have seen her duck. (మేమందరం ఆమె బాతుని చూసాము)
ii) The batsman ducked the bouncer. [వేగంగా వచ్చే బంతిని **batsman** తప్పించుకున్నాడు]
iii) All of us have seen him ducking. [మేమందరం అతడు తప్పించుకోవడం చూసాము]



